**సంక్రాంతికి ఊరెళ్తున్నాం :** సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికులు తమ సొంతూళ్లకు వెళ్లేందుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌తోపాటు నగరంలోని వివిధ బస్డాండ్లకు భారీగా చేరుకున్నారు. దీంతో రైల్వేస్టేషన్లు, ఎంజీబీఎస్, జేబీఎస్ బస్డాండ్లతోపాటు వివిధ బస్టాప్‌ల్లో ప్రయాణికులతో సందడిగా మారింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రైళ్లు, బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు గంటల తరబడి ఎదురుచూశారు.

# పండుగపూట అంతులేని విషాదం

## కొండపోచమ్మలో ఈతకెళ్లి.. భోలక్‌పూర్‌లో అన్నదమ్ములు మృతి

ముషీరాబాద్, జనవరి 11: కొండపోచమ్మ రిజర్వాయర్‌లో ఈతకు వెళ్లి ఇద్దరు అన్నదమ్ముళ్లు మృత్యువాతపడ్డారు. దీంతో ముషీరాబాద్ భోలక్‌పూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కుమారులు నీటి మునిగి మరణించడంతో ఆ తల్లిదండ్రుల వేదన వర్ణణాతీతం. సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం కొండపోచమ్మ రిజర్వాయర్‌లో ఈతకెళ్లి ఐదుగురు యువకులు మృతి చెందారు. ధనుష్ (20), లోహిత్ (17), వారి మిత్రులు దినేశ్వర్ (17), సాహిల్ (19), జితిన్ (17), మృగాంక్, ఎండీ ఇబ్రహీంలు శనివారం ఉదయం ద్విచక్ర వాహనాలపై కొండపోచమ్మ రిజర్వాయర్‌కు వెళ్లారు. ఉదయం 11 గంటల సమయంలో ఈత కొడుదామని లోపలికి వెళ్లి ఒకరి తరువాత ఒకరు నీటి మునిగారు. మృగాంక్, ఎండీ ఇబ్రహీంలు బతికి బయటపడగా.. మిగిలిన వారు మృత్యువాత పడ్డారు. భోలక్‌పూర్ ఇందిరానగర్‌కు చెందిన నర్సింహ, జయమ్మల పెద్ద కుమారుడు ధనుష్ ఫొటో స్టూడియోలో పని చేస్తుండగా, చిన్న కుమారుడు లోహిత్ ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఒకే ఇంట్లో ఇద్దరు కుమారులు మృత్యువాత పడటంతో ఇందిరానగర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇద్దరు కొడుకులను కోల్పోయిన ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నారు. మృత్యు వార్త తెలిసిన వెంటనే ధనుష్ కుంటుంబ సభ్యులు కొండపోచమ్మ రిజర్వాయర్‌కు తరలి వెళ్లారు.

కొండపోచమ్మ రిజర్వాయర్ వద్ద రోదిస్తున్న మృతుల కుటుంబ సభ్యులు

## మృతుల్లో చింతలబస్తీ విద్యార్థి..

ఖైరతాబాద్, జనవరి 11: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం, కొండపోచమ్మ రిజర్వాయర్ వద్ద జరిగిన ఘటనలో ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చింతలబస్తీకి చెందిన జతిన్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన ప్రకారం.. చింతలబస్తీకి చెందిన కోటేశ్వర్‌రావు, పద్మ దంపతుల రెండో కుమారుడు జతిన్ డిప్లొమా చేస్తున్నాడు. కాగా, శనివారం కొండపోచమ్మ రిజర్వాయర్‌లో సరదా గడిపేందుకు జతిన్ తన స్నేహితులైన ముషీరాబాద్‌కు చెందిన ధనుశ్, లోహిత్, బన్సీలాల్‌పేటకు చెందిన దినేశ్వర్, సాహిల్‌తో కలిసి వెళ్లాడు. అక్కడ సెల్ఫీ తీసుకునే క్రమంలో రిజర్వాయర్‌లో పడి మృతి చెందారు. జతిన్ తండ్రి కోటేశ్వర్‌రావు స్థానికంగా గూడ్స్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కొడుకు మరణవార్తతో తల్లిదండ్రులు గుండెలవిసేలా విలపిస్తూ సిద్దిపేటకు బయలుదేరివెళ్లారు. జతిన్ మృతితో చింతలబస్తీలో విషాఛాయలు అలుముకున్నాయి.

## తండ్రి పుట్టినరోజే కొడుకు ...

బన్సీలాల్‌పేట్, జనవరి 11: తండ్రి పుట్టిన రోజున కొడుకు మృత్యువాత పడ్డాడు. బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని చాచా నెహ్రూనగర్‌లో నివాసముంటున్న చీకట్ల కిషన్, సుమలత దంపతుల కుమారుడు దినేశ్వర్(17) శనివారం సిద్దిపేట జిల్లాలోని కొండపోచమ్మ సాగర్‌లో ఈత కోసం వెళ్లి మృతువాతపడ్డాడు. దినేశ్వర్ నగరంలోని టీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా చదువుతున్నాడు. సంక్రాంతి సెలవులు ఉండటంతో తోటి స్నేహితులతో కలిసి ఈతకెట్టేందుకు కొండపోచమ్మ సాగర్‌కు వెళ్లారు. మొత్తం ఏడుగురు ఈతకు వెళ్లగా.. ఐదుగురు డ్యామ్‌లో మునిగి చనిపోయారు. ఇద్దరు మాత్రమే బతికి బయటపడ్డారు. ఈ ఘటనలో కేవలం దినేశ్వర్ మృతదేహం మాత్రమే బయటకు వచ్చింది. పోలీసులు దినేశ్వర్ మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆదివారం బన్సీలాల్‌పేట్‌లో అంత్యక్రియలు జరుగుతాయని బంధువులు తెలిపారు. విషయం తెలియగానే చాచా నెహ్రూనగర్‌లోని దినేశ్వర్ నివాసం వద్ద విషాదఛాయలు అలుముకున్నాయి. అద్దె ఇంట్లో ఉంటున్న కిషన్ డ్రైవర్‌గా, తల్లి సుమలత ఓ ప్రైవేట్ స్కూల్‌లో టీచర్‌గా పని చేస్తున్నారు. వారికి దినేశ్వర్‌తోపాటు ఓ కుమార్తె ఉన్నది. శనివారం కిషన్ పుట్టినరోజు కావడం, అదే రోజు కుమారుడు మృతువాత పడడం వారి కుటుంబంలో విషాదకరమైన రోజుగా మిగిలిపోయింది.

కొండపోచమ్మ రిజర్వాయర్‌లో నుంచి బయటకు తీసిన ఓ విద్యార్థి మృతదేహం

పాత నేరస్తులకు అవగాహన కల్పిస్తున్న సీఐ నర్సింహరాజు

## సత్ప్రవర్తనతో వ్యవహరిస్తే రౌడీషీట్ ఎత్తేస్తాం

### బాలానగర్ సీఐ నర్సింహరాజు

బాలానగర్, జనవరి 11: తొందరపాటు తనంలో నేరాల ఊబిలోకి వెళ్లి జీవితాలను పాడుచేసుకోరాదని బాలానగర్ సీఐ నర్సింహరాజు సూచించారు. శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరుగురు నేరస్తులను పోలీస్‌స్టేషన్‌కు పిలిచి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేరాలకు పాల్పడి నేర ప్రవృత్తిలో కొనసాగుతున్న వారు సత్ప్రవర్తనతో మసలుకుంటే రౌడీషీట్ ఎత్తి వేస్తామని హామీ ఇచ్చారు. నేరస్తుల కదలికలపై తరచూ గమనిస్తున్నామన్నారు. నేరస్తులు శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ప్రధానంగా నేటి యువత నేర వృత్తిలోకి జారకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తొందరపాటుతో నేరాలకు పాల్పడితే వారి కుటుంబాలు రోడ్డున పడుతాయని గుర్తించాలని ఆయన సూచించారు.

## అల్లు అర్జున్‌కు షరతులు సడలింపు

### పోలీసుల ఎదుట హాజరు నిబంధన తొలగింపు

### విదేశాలకు వెళ్లేందుకు అనుమతిచ్చిన నాంపల్లి కోర్టు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, జనవరి 11(నమస్తే తెలంగాణ): పుష్పా-2 హీరో అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు సమయంలో విధించిన షరతుల్ని తొలగిస్తూ శుక్రవారం నాంపల్లిలోని జిల్లా కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వుల కాపీ ఆలస్యంగా అందుకోవడం వల్ల ఉత్తర్వుల ప్రతిని చిక్కడపల్లి పోలీసులకు శనివారం న్యాయవాది అందించారు. ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీసుల ఎదుట హాజరుకావాలన్న నిబంధనను తొలగించింది. భద్రతా కారణాల దృష్ట్యా మినహాయింపు ఇవ్వాలని కోరిన అల్లు అర్జున్ న్యాయవాది వాదనల్ని కోర్టు ఏకీభవించింది. సంధ్యా థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో రేవతి మృతి చెందిన సంఘటనలో అల్లు అర్జున్‌పై నమోదు చేసిన కేసులో బెయిల్ మంజూరైన విషయం తెలిసిందే. ఆ సమయంలో కోర్టు విధించిన షరతులను తూ.చ తప్పక పాటించాలని కోర్టు ఆదేశించింది. విదేశాలకు వెళ్లేందుకు కోర్టు నుంచి అనుమతి తీసుకోవాలని పేర్కొంది. ఈ విషయంపై కూడా కోర్టు వెసులుబాటు కల్పించాలని న్యాయవాది కోరగా.. కోర్టు అంగీకరించింది. బెయిల్ జారీ చేసిన ఉత్తర్వులో విధించిన షరతుల్నింటిని అమలు చేయాలనే నిబంధనల్ని తొలగించి ఊరట కల్పించింది.

## ప్రైవేటు బస్సులపై ఆర్టీఏ దాడులు

### 10 బస్సులపై కేసులు.. ఒక బస్సు సీజ్

బండ్లగూడ, జనవరి 11: ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై ఆర్టీఏ అధికారులు దాడులు నిర్వహించారు. శనివారం ఉదయం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రైవేటు బస్సులను ఆరంఘర్ చౌరస్తాలో ఆర్టీఏ అధికారులు తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న బస్సులపై కేసులు నమోదు చేసి ఒక బస్సును సీజ్ చేసినట్లు రంగారెడ్డి జిల్లా ఆర్టీవో సదానందం తెలిపారు.

## ఒడిషా కేంద్రంగా నగరంలో నిషేధిత ఆయిల్ విక్రయం

### వ్యాపారి సహా వినియోగదారుడి అరెస్ట్

సిటీబ్యూరో, జనవరి 11(నమస్తే తెలంగాణ): ఒడిశా కేంద్రంగా నగరంలో మత్తు పదార్థమైన నిషేధిత హాషీష్ ఆయిల్‌ను విక్రయిస్తున్న నిందితుడితోపాటు వినియోగదారుడిని సెంట్రల్‌జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.2.07లక్షల విలువజేసే 102 హాష్ ఆయిల్ డబ్బాలు, రెండు వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ అందె శ్రీనివాసరావు కథనం ప్రకారం... సికింద్రాబాద్, గాంధీనగర్‌కు చెందిన పల్లపు కళ్యాణ్(25) వృత్తి రీత్యా దినసరి కూలి. అతడికి డ్రగ్స్ అలవాటు ఉన్న ననావత్ అర్వింద్‌తో పరిచయం ఏర్పడింది. ఇద్దరు కలిసి గంజాయి, హాష్ ఆయిల్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటారు. ఈ క్రమంలో కళ్యాణ్‌కు వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించేందుకు మత్తు పదార్థాలను విక్రయించాలని నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా ఒడిశాలో తక్కువ ధరకు హాషీష్ ఆయిల్‌ను కొనుగోలు చేసి నగరంలో అధిక ధరలకు విక్రయించడం మొదలు పెట్టాడు. ఈ క్రమంలోనే ఇటీవల ఒడిశా వెళ్లి తక్కువ ధరకు హాషీష్ ఆయిల్ కొనుగోలు చేసి, తన ఇంటికి తీసుకువచ్చాడు. ఆయిల్‌ను చిన్న చిన్న డబ్బాల్లో 5ఎం.ఎల్ చొప్పున మొత్తం 110 డబ్బాల్లో నింపి ఒక్కో డబ్బా(5ఎం.ఎల్)ను రూ.2వేలకు విక్రయిస్తున్నాడు. ఇప్పటి వరకు 8 డబ్బాలు విక్రయించగా.. మిగిలిన 102 డబ్బాలను విక్రయించేందుకు ఇంట్లో భద్రపరిచాడు. సమాచారం అందుకున్న సెంట్రల్‌జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఈనెల 10వ తేదీన కళ్యాణ్ నివాసంపై దాడులు చేశారు. ఈ దాడుల్లో కళ్యాణ్‌ను అరెస్టు చేసి, అతడి వద్ద నుంచి రూ.2.07లక్షల విలువజేసే 102 హాష్ ఆయిల్ డబ్బాలు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు అతడి వద్ద ఆయిల్ కొనుగోలు చేసిన ననావత్ అర్వింద్‌ను సైతం అరెస్టు చేశారు. మరికొంత మంది వినియోగదారులను సైతం గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న సౌత్‌ఈస్ట్ జోన్ డీపీసీ కాంతిలాల్ సుభాష్ పాటిల్

## చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

### సౌత్‌ఈస్ట్ జోన్ డీపీసీ కాంతిలాల్

సైదాబాద్, జనవరి 11: సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులను ఎగురవేసేందుకు ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సౌత్‌ఈస్ట్ జోన్ డీపీసీ కాంతిలాల్ సుభాష్ పాటిల్ అన్నారు. శనివారం సైదాబాద్‌లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. నిషేధిత మాంజాను విక్రయించిన వారిపై, కొనుగోలు చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పతంగులు ఎగురవేసే సమయంలో పక్షులతోపాటు మనుషులకు కూడా మాంజాతో ప్రమాదం పొంచి ఉందని, హరిత ట్రైబ్యునల్ అదేశాల మేరకు చైనా మాంజా విక్రయాలపై నిఘా పెట్టామని, ఎక్కడైనా మాంజాను ఉపయోగించే వారి సమాచారం తమకు అందించాలని సూచించారు. పండుగకు వెళ్లే వారు తమ ఇంటి ఇరుగు పొరుగువారికి చెప్పి వెళ్లాలని, అదే విధంగా విలువైన ఆభరణాలు, నగదును ఇంట్లో పెట్టి వెళ్లరాదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సౌత్‌ఈస్ట్ జోన్ అదనపు డీపీసీ స్వామి, సైదాబాద్, మలక్‌పేట, సంతోష్‌నగర్ ఏసీపీలు వెంకన్న నాయక్, శ్యామ్, మహ్మద్‌గౌస్ తదితరులు పాల్గొన్నారు.

శనివారం సిద్దిపేట జిల్లాలోని కొండపోచమ్మ రిజర్వాయర్‌లో సరదాగా గడుపుతున్న హైదరాబాద్ నగరంలోని విద్యార్థులు (మునిగిపోక ముందు దిగిన ఫొటో)

ఎస్‌హెచ్‌ఓ, డీఐల సమక్షంలో విజయసారథి, గాయత్రి దంపతులకు బ్యాగును అప్పగిస్తున్న గురుమూర్తి

# పెయింటర్ నిజాయితీ

### దొరికిన బ్యాగు, నగలు, నగదు పోలీసులకు అప్పగింత

ఎర్రగడ్డ, జనవరి 11: బంగారు నగలు, నగదుతోపాటు విలువైన వస్తువులున్న బ్యాగు ఓ వ్యక్తికి దొరకగా.. వాటిని పోలీసులకు అప్పగించి తన నిజాయతీని చాటుకున్నాడు పెయింటర్ గురుమూర్తి. వివరాలిలా ఉన్నాయి.. మోతీనగర్‌లో నివాసముంటున్న విజయసారథి, గాయత్రి దంపతులు శనివారం ఎర్రగడ్డ నటరాజ్‌నగర్‌లో ఉన్న ఆలయానికి ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. నటరాజ్‌నగర్ వద్ద వీరి వాహనం నుంచి ఓ బ్యాగు కిందపడింది. అటుగా వెళ్తున్న సుల్తాన్‌నగర్ నివాసి అయిన పెయింటర్ సి.గురుమూర్తి కింద పడ్డ బ్యాగును గమనించి చేతిలోకి తీసుకుని సదరు వాహనంపై వెళ్తున్న దంపతుల కోసం కేకలు వేశాడు. అతడి కేకలు వినని ఆ దంపతులు వాహనంపై చాలా ముందుకు వెళ్లిపోయారు. గురుమూర్తి ఆ పరిసర ప్రాంతాల్లో సదరు వాహనం కోసం వెతికినా ఫలితం దక్కలేదు. దీంతో దొరికిన బ్యాగును తీసుకుని బోరబండ పీఎస్‌కు వెళ్లి పోలీసులకు అప్పగించాడు. బ్యాగులో దొరికిన ఆధారాలను బట్టి యజమానులకు పోలీసులు సమాచారం అందించగా.. వెంటనే ఆ దంపతులు పీఎస్‌కు చేరుకున్నారు. ఎస్‌హెచ్‌ఓ వీరశేఖర్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ భూపాల్ గౌడ్‌ల సమక్షంలో విజయసారథి, గాయత్రి దంపతులకు గురుమూర్తి దొరికిన బ్యాగును అప్పగించాడు. నిజాయతీని చాటుకున్న గురుమూర్తిని అభినందించడంతోపాటు విలువైన వస్తువులతో కూడిన తమ బ్యాగు తిరిగి దక్కటానికి సహకరించిన పోలీసులకు ఆ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

# శభాష్ పోలీస్..

### అపస్మారక స్థితిలో ఉన్న యాచకుడికి సపర్యలు

### ప్రశంసించిన ప్రజలు

బాలానగర్, జనవరి 11: అపస్మారక స్థితిలో పడి ఉన్న యాచకుడికి సపర్యలు చేసి ఓ పోలీస్ శభాష్ అనిపించుకున్నారు. ఈ సంఘటనా బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకున్నది. బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ యాచకుడు అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని 100 డయల్‌కు సమాచారం వచ్చింది. వెంటనే స్పందించి కానిస్టేబుల్ రవీందర్ అపస్మారక స్థితిలో పడిఉన్న యాచకుడిని తట్టిలేపి అతడికి ఆహారం తినిపించి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. దీంతో స్థానిక ప్రజలు శభాష్ పోలీస్ అంటూ హెడ్ కానిస్టేబుల్ వీరస్వామి, కానిస్టేబుల్ రవీందర్ సేవలకు కితాబిచ్చి ప్రశంసలు కురిపించారు. సమాచారం అందుకున్న సీఐ నర్సింగహరాజు, ఎస్సైలు రాంనారాయణ్, హాజీమియాలు సంఘటన స్థలానికి చేరుకొని తమ సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

యాచకుడికి ఆహారం తినిపిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ రవీందర్


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

### ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-326945

### PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-326609

### GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326616

### OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990. NT-326937

### TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 25/01-కర్ణాటక; 18/02-కాశీ; 14/03-ముక్తినాథ్; 04/05-చార్‌ధామ్, 07/05-దో ధామ్, సరస్వతి పుష్కరాలు @ 9676637578, 9908844377. NT-326634

★SKVM టూర్స్: 5 మార్చి శ్రీలంక; 20 మార్చి నేపాల్ ముక్తినాథ్, పశుపతినాథ్ 11 రోజులు; 01 ఏప్రిల్ కాశీ, అయోధ్య, ప్రయాగ 3, 5, 9 రోజులు. Ph: 7032000178. NT-338987

### INSURANCE

★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747. NT-337706

### BUSINESS OFFER

★Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332. NT-337722

★(అత్తాపూర్) 2 లక్షలు పెట్టుబడి పెట్టగలిగే సూపర్ స్టాకిస్ట్ కావలెను. క్రింద నెంబర్‌కు వాట్సాప్‌లో మెసేజ్ చేయండి: 9652438769. NT-337730

### PLOTS & LANDS FOR SALE

★చేవెళ్ల పరిసర ప్రాంతాలలో HMDA, DTCP, GP లేఅవుట్స్ నందు "ఓపెన్ ప్లాట్లు" మరియు "వ్యవసాయ భూములు" అమ్మకానికి కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. Contact: 9000084422, 9848940940. NT-337725

### PLOT FOR SALE

★సాగర్ హైవేలో బొంగుళూరు జంక్షన్ ఆదిభట్ల మున్సిపాలిటీ వద్ద HMDA అప్రూవ్డ్ రెడీ టు కన్‌స్ట్రక్షన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్లు అమ్మబడును. నియర్ బై TCS, Foxcon. 9000330596. NT-326638

★సాగర్ హైవే ఫేసింగ్ HMDA ఫైనల్ అప్రూవల్స్‌తో ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ దగ్గరలో ప్లాట్లు కలవు. బ్యాంక్ లోన్ లభిస్తుంది. 9959875653, 8688385598. NT-337373

★Bhongiri Yellamma Temple Opp. HMDA Villa Plots & Ghatkesar Two HMDA Villas "Low Cost". Cont: 9121830146, 9154270146. NT-326617

★Farm Plots for Sale: 3000 Per Sq.Yard, Near 400 Acres Govt. Sez, Kalwakurthy, Srisailam Highway. Ph: 7981200477. NT-326920

★శ్రీ బాలాజీ రెసిడెన్సీ @ కేశంపేట, షాద్‌నగర్ DTCP & RERA Aprvd. లేఔట్ Plots గజం @ 10,666/- (పండుగ ఆఫర్: నెలకు 20 వేల EMIతో 50 నెలలు). 9949695027. NT-326927

★JB's INFRA PROJECTS offering Highway Facing HMDA, DTCP Plots Kongarakalan, Ibrahimpatnam, Mall, Choutuppal. Bank Loan avilable. Call for more details: 9985247475. NT-338993

★RERA/HMDA Approved Plots at Warangal H.W., Bibinagar (Near AIIMS), Bhongiri (Swarnagiri Temple), 80% bank loans. Ph. 98668 63345. NT-326625

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720. NT-326615

★Residential Plots for Sale at Turkayamjal Near Tulip Grand Hotel, 5 Mints. Drive to Outer Ring Road, 100 Meters from Nagarjuna Sagar Main Road. Contact: 9100577007. NT-036

### HMDA PLOTS

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10 బండరావిరాల గేటెడ్ వెంచర్‌లో Premium Villa Plots కలవు. ఆ॥ డె॥ స్పాట్ రిజి॥ విత్ బ్యాంక్ లోన్. ఫోన్: 8464919899. NT-337776

### LAND FOR SALE

★మన తెలంగాణలో కొల్లాపూర్-తిరుపతి హైవే మరియు బెంగుళూర్ హైవేలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో, 1/2 ఎకరం భూమి కేవలం 15 లక్షలు మాత్రమే. Ph: 9177619716. NT-337362

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 9949165733. NT-335192

### FLAT FOR SALE

★Jeedimetla, TSIIC Colony, Shapur Rd, New 2&3 BHK, 1000-1550Sft @5500 Per SFT. Gym, Party Area, 100% Vastu, Power Backup Ph: 9989225665, 8790738313. NT-326948

★2 BHK, 900sft, @ 45Lks* F.no. 203, Car Parking, R.no. 9 VT Colony, *Saroornagar, Hyd* Ph: 8374413247 NT-337784

### TO-LET

★Lalapet Housing Colony, Opp. Ram Theatre 2 BHK Flat No. 201, Krishna Nilayam, H.No. 12-1-4/24, 24 hrs. Water, Car Parking, with Small Family (Employees Only). Ph: 6281802696, 6281741944. NT-326935

### WANTED PLOTS

★Want land for development / Outrate above 500S/Y, Suchitra, Kompally, ECIL, Yapral, Sainikpuri 8885503389 NT-326847

### WANTED

jobs Apply Now!

★సోమాజిగూడ ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ నందు అంబులెన్స్ మరియు కారు నడుపుటకు అనుభవజ్ఞులైన డ్రైవర్లు కావలెను. మంచి జీతం కలదు. PF మరియు ESI సౌకర్యం కలదు. సంప్రదించగలరు. 9154638558. NT-327501

★అనుభవంగల సూపర్‌వైజర్ జీతం: 15 వేలు; లోడింగ్ బాయ్స్: 14 వేలు; అకౌంటెంట్, హెవీ & లైట్ డ్రైవర్లు: 20 వేలు; హౌస్‌కీపింగ్ బాయ్స్: 13 వేలు కావలెను. 9100222333, 8885992363. NT-PB

### CHANGE OF DOB

★I, PISARLA MOHAN REDDY S/o Pisarla Narsimha Reddy, R/o. H.No. 4-13-55/1/302, Plot Nos. 90 & 91, Reddys Residency, HUDA Sai Nagar, Near Community Hall, Road No.11, Vanasthalipuram, R.R. Dist, T.S. My actual Date of birth is 20-06-1967 in my Aadhar Card & Pan Card. And wrongly mentioned my date of birth 03-04-1962 in my Passport. I have changed my DOB is 20-06-1967. NT-337786

### CHANGE OF NAME

★I, PICHAGUNTLA YADAIAH, S/o. PICHAGUNTLA BALAIAH, R/o Gurramguda, R.RDist - 501510. Have Changed My Name As PASUPULETI YADAIAH, Vide affidavit dt: 10-01-2025 NT-329102

### CHANGE OF NAME

★I, Hitesh Heniya S/o. Vinit Bhavanji Heniya, R/o. H.No 3-4-855/A, Barkatpura, Hyderabad, Telangana-500027. Have changed my name to Hitesh Vinit Heniya for all purpose. NT-35996

★I, Sneha Joshi Hunumant, R/o: 2-1-319/2/B, P.No: 3 PART, Mamatha Nagar, Road No: 7D, Nagole, Uppal, Medchal Malkajgiri-500068, T.S. changed my name As "Sneha Dixit " W/o: Amit Dixit. NT-329101

### CHANGE OF NAME & DOB

★I, PISARLA PADMA W/o Pisarla Mohan Reddy, R/o. H.No. 4-13-55/1/302, Plot Nos. 90 & 91, Reddys Residency, HUDA Sai Nagar, Near Community Hall, Road No.11, Vanasthalipuram, R.R. Dist, T.S. In my Aadhar Card & Pan Card my name wrongly mentioned as PEESARLA PADMA and date of birth 04-03-1970 in my Passport. I have changed my name PISARLA PADMA & DOB is 20-06-1974. NT-337786

### LOST

★I, Marreddy Radhakrishna Reddy S/o late Srinivasulu reddy, R/o 9-391, Plot no: 108/b, Jillelaguda New Gayatri Nagar, Saroornagar, Rangareddy dist, TG-097, Lost my original passport bearing no: B2228119, while Travelling from Secunderabad Railway station to Jillelaguda. If any found pls call:9492728476 NT-337785

★I, Gunna Rahul Reddy S/o G Ramakanth Reddy R/o. H.No:8-7-92/P2/P/29/1, PNR Colony, Bairamalguda, RangaReddy, Telangana-500079. I lost my Original Passport No: S0647936 while traveling from Hasthinapuram to Uppal. Ph: 7702409796 NT-327451

★I, HIRALAL BARFA S/o DANARAMJI, R/o. H.no: 1-5-984/358, Citizen Colony, Road no: 2, Alwal, Mandal, Alwal District: Medchal - Malkajgiri, Telangana - 500010. Have Lost My Original Link Documents Vide Document nos: 4855/2019 and 2220/2022 SRO Vallabhnagar. While doing Xerox near by My house. If Anybody Found please call 9440247653. NT-326641

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

బిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205